జ్యోతి ఓ అపరిచితవ్యక్తి రావడంతో యింట్లోకి వెళ్ళింది.

అవునురా కిరణ్. యింతకి ఆ ఆడమనిషి ఎవరురా?

ఓః ఆమెనా, చెపుతాను. అలా కూర్చో అంటూ స్నేహితున్ని కూర్చోబెట్టి తాను కూర్చున్నాడు.

సుందరంః ఆమెపేరు జ్యోతి, ఒక అభాగ్యురాలు. విధిచేత వంచించబడి, గమ్యం దొరకక సాని కొంపలోకి తల దూర్చింది. అదృష్టంకొద్ది తొలిసారిగా నాకు కానుకగా వచ్చింది.

కిరణ్ః ఏమిటిరా నీవంటున్నది. ఒక వేశ్యను తీసుకొచ్చి యింట్లో పెట్టుకొన్నావా. లోకం ఏమనుకుంటుందిరా, అది ఆలోచించావా?

అన్నీ ఆలోచించానురాః ఈ లోకులు ఏవిధంగా తలంచినా ఫరవాలేదు' నాకు జతలేనిబ్రతుకు భారంగా వుంది. నాకు నీడగా వుండటానికి జ్యోతి అండ కోరాను.

అరె సుందరం, నాకు నీవు ప్రాణస్నేహితుడివి, యిన్నిరోజులు నేను బ్రతకడానికికూడ నువ్వే. ఎక్కడో శూన్యంలో నిలబడ్డ నన్ను వెలుగులోకి రప్పించావు. అలాగేః జ్యోతికూడ గమ్యందొరకక శూన్యంలోకి వచ్చింది. వున్న ఒక్క కన్నతల్లి ఆమెను విడిచివెల్లడంతో ఈలోకంలో బ్రతకడం కష్టమయింది. విధిలేక వేశ్యగా మారింది. వేశ్యగా మారిన తొలిరోజే నాకు కానుకగా వచ్చింది. కాని, ఆ చూపుల్లోంచి అనురాగం దొరికింది. నా పోయిన ప్రేయసి ఊహల్లో మెదిలింది. అందుకే అన్ని నిర్ణయించుకొని మా పెళ్ళి రేపు గుడిలో ఏర్పాటు చేసినాను. నా నిర్ణయం తప్పా? ఒక నిర్భాగ్యురాలికి నీడ నివ్వడం పొరపాటా, చెప్పు సుందరం.

కిరణ్ మాటలు వింటుంటే సుందరానికి ఎంతో ఆనందంగా వుంది. కిరణ్ గుండెల్లో నిండుకొన్న అనురాగానికి, ఔదార్యానికి అభినందించకుండా వుండలేకపోయాడు.

ఒక సామాన్యమానవుడు సానిదానికి నీడ నివ్వడం, పెళ్ళి చేసుకోవడం ఈ జగతిమీద యింతవరకు జరగలేదు కాబోలు.

'భగవాన్ ఈ అపురూపమైన జంటను నీ దివ్యహస్తాలతో దీర్ఘాయువునిచ్చి, నీ నిండుమనస్సుతో దీవించు.'

మనస్సులోనే ఆ దేవున్ని కోరుకున్నాడు సుందరం.

# పసిడి కలలు

* రచన: శ్రీ ఎస్. కృష్ణ *

గ్రామ్‌లో లైటు డిమ్‌గా వెలుగుతోంది. మసకగావున్న కాంతి, బాబు ముఖంపై ప్రతిఫలిస్తోంది. సుచరిత హఠాత్తుగా నిద్ర మేల్కొంది. బాబువంక చూసింది. ఎనిమిదేళ్ళ రవి నిద్రలో నవ్వుకుంటున్నాడు. వాడిమొహంలో ప్రపంచంలోని అమాయకత్వమంతా మూట గట్టుకొని ఉజ్వలంగా ప్రకాశిస్తున్నట్టు కన్పిస్తోంది. మసకవెలుతుర్లో సంతోషంగా నవ్వుకుంటున్న బాబును ముద్దు పెట్టుకుంది సుచరిత. అమ్మ మెడచుట్టూ చేతులువేసి నేను నిన్ను వదలిపెట్టను అని అమ్మను గట్టిగా పెనవేసుకొని నిద్రలోకి జారుకున్నాడు రవి. ఆప్యాయంగా రవిని చూసుకుంటున్న సుచరిత కళ్ళపై తూగు జాలువారింది.

* * *

అమ్మా నా బూట్లు కన్పించడంలేదు.

సుచరిత బాబుకు బూట్లు తొడిగింది. రవీః నువ్వు బడికి వెళ్ళేటప్పుడు జాగ్రత్త. పుస్తకాలు తీసుకో; చరచరా స్కూలుకెళ్ళి చదువుకో; వీధిలో గొడవ పెట్టుకోకు. ఎన్నో జాగ్రత్తలు ఒకటిగా చెప్పేస్తోంది. రవి ఊకొడుతున్నాడు విసుగ్గా. ఈ జాగ్రత్తలన్నీ ఆ పసిహృదయానికి ప్రతిబంధాలు. అమాయకంగా ఆడుకొనే వయస్సుకుమించిన జాగ్రత్తలు. అందుకేనేమో అన్నింటికి సమానంగా ఊ కొట్టడం చేస్తున్నాడు.

చూడు రవీః పిల్లలందరూ ఒకేమాదిరిగా ఉండరు. నిన్ను చెట్లెక్కమని అక్కడ ఇక్కడ తిరగమని చెప్తుంటారు. వారి కదలవాటేగాని నువ్వెక్కడికి వెళ్ళకు. సరదాలు ఒక్కోసారి ప్రమాదాల్నికూడా తెస్తాయి.

చివరిమాట అంటున్న సుచరితకళ్ళలో నీలినీడలు, గతంతాలుకు అనుభవాలపాఠాలు హృదయంలో రెపరెపమంటున్నాయి. అది సరే, ఇన్ని జాగ్రత్తలుచెప్పి ఒంటరిగా నిన్ను స్కూలుకు పంపడమెందుకు, నేనే వస్తాను పద. రోజూ నువ్వెందుకుః బాబు కంఠంలో విసుగు.

నువ్వేమో స్కూల్లో పిల్లలందరూ ఎక్కడికిరమ్మంటే అక్కడికి వెళ్ళొస్తుంటావు. రజని, శేఖర్, రాజేష్ ఇంకా చాలామంది చెట్లెక్కుతారు. వాళ్ళంతా ఎక్కంగా లేనిది నేను వెళ్తేనేగా ప్రమాదాలు వచ్చేది; వాళ్ళంతా బావులలో

మా తయా

సన్నికకు, ఆహ్లాదానికి....

పంజు టెక్స్ వారి

స్టర్ ఫాం టెక్స్

ఫైన్ బనియన్లనే వాడండి.

ఆంధ్రా మరియు, ఒరిస్సా ఏజెంట్లు:—

దుర్గా ఏజెన్సీస్, పి. బి. నెం. 84, విశాఖపట్నం-4.

ఈదుతారు. నన్ను రమ్మంటారు. నువ్వేమో వద్దన్నావుగా! అందుకే వెళ్ళను. ఎంచక్కా వాళ్ళు మాటలు చెప్పుకొంటూ పొలాల్లోకి వెళ్తారు. వాళ్ళకేం కాలేదు. నాకూ కాడా కాదు. నేనూ వెళ్తానమ్మా. అమ్మ చీరకొంగు పట్టుకొని రోదన చెయ్యడం మొదలుపెట్టాడు రవి. చిర్రెత్తుకొచ్చింది సుచరితకు. ఇంటాకట్నుంచి నేను చెప్పిన జాగ్రత్త లేమ య్యాయిరా నీకు. ప్రమాదాలు చెప్పిరావు, నువ్వెక్కడికి వెళ్ళొద్దు. ఆవిషయం తెల్సిందంటే ఒళ్ళు చీలేస్తాను. వద బడికి. ఎన్ని వివరాలు చెప్తూన్నా అర్థం చేసుకోని రవిపట్ల కోపం. తను టీచరుగా ఓ స్కూలు హెడ్‌మిస్ట్రెస్‌గా రవిని పట్టించుకోదు. తీరికలేని తన దురదృష్టంపై విసుగు. కనీసం పసివాడికోర్కెలుకూడా తీర్చలేక పోతున్నాను అనే ఆవేదన సుచరిత మనస్సులో కనిపిస్తున్నాయి,

ఎన్నికథలు చెప్పింది రవికి. దేశాన్నిగూర్చి దేశ నాయ కులగూర్చి అపూర్వ ధైర్యసాహసాలను ప్రదర్శించిన వన్వర్‌సింగ్‌లాంటి మహారాజులగూర్చి రవికి నూరి పోసింది. పసిపిల్లల హృదయాల ఆలోచనల కనుగుణంగా కథలు చెప్పే అమ్మ దొరకడం ఒక అదృష్టమయితే, అమ్మ ఆశయాల కనుగుణంగా పిల్లలు మాటవిని పెరగడం మరొక అదృష్టం. సుచరిత రవిలో ఈ రెండూ ఉన్నాయి. ఈ శతాబ్దపు మహోజ్వల వ్యక్తిగా రవి ఎదగాలి. దేశం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపించే మహోన్నతనాయకుడు కావాలి. సుచరితకళ్ళలో సంతో షంతో వెల్లివిరుస్తున్న నవభారతదేశం మెదలుతోంది. నవ్వుతూ విరగబూస్తున్న తోటలో భగత్‌సింగ్‌లాంటి విప్లవవీరులప్రక్కన రవి నవ్విస్తున్నాడు. దేశానికి భవి ష్యత్తును ప్రసాదించే పాపల చిరునవ్వులు సుచరిత కళ్ళ ముందు జ్యోతులను వెలిగిస్తున్నాయి.

ప్రతూల్ ప్రతికేడుంటే అనుకోకుండా సుచరితపెదవులు వణికాయి- కన్నీళ్ళు చెక్కిళ్ళను తడిపేస్తున్నాయి. తను వెళ్ళేది వీధి అని గుర్తుకొచ్చిన సుచరిత కంగారుగా తనను తాను సర్దుకొంది. అమ్మనే కనిపెడుతున్న రవి వెంటనే అమ్మ కళ్ళలో నీళ్ళు మెదలడం గమనించాడు. వెన్న లాంటిహృదయం అమ్మ కన్నీళ్ళను చూడలేకపోయింది. మనస్సు ద్రవించింది రవికి.

అమ్మా? నేనెక్కడికి వెళ్ళనులే. నువ్వు దిగులుపడకు. నేనున్నానుగా, నీకు ముద్దుగా, ఆప్యాయంగా అమ్మ చెయ్యి పట్టుకొని అమ్మను ఓదార్చాలని విశ్వప్రయత్నం చేస్తు న్నాడు రవి.

అమ్మా? మొన్న మాబడిలో హెడ్‌మాష్టరుగారు ఓమాట చెప్పారమ్మా. మీకందరికి రెండ్రోజుల ముందొక విషయం చెప్తాను. మీరు దానిపై మాట్లాడాలన్నారు. సాయంత్ర స్కూలు అయ్యాక నువ్వు విప్లవవీరుల కదలు చెప్పా లమ్మా! ఎన్నిచెప్పినా పలకవేమిటి. అప్పుడు నాకేవస్తుంది ఫస్ట్‌ప్రైజు. అప్పుడు నువ్వు నేను నవ్వుకోవచ్చు. నవ్వు నువ్వు అని బుంగమూతిపెట్టి అమ్మవంక ఆశగా చూస్తు న్నాడు.

(సశేషం.)

కథాంజలి

[చక్కని కథల మాస పత్రిక]

స్థాపితం. 1938

విడి ప్రతి ... 75 పైసలు

సంవత్సర చందా ... రూ. 15-00

(రెండు ప్రత్యేక సంచికలతో సహా)

నేడే చందాదారులుగా చేరండి.

అన్ని హెగ్గిన్‌బాథమ్స బుక్‌స్టాల్సులో దొరుకును.

* కథాంజలి *

నెం. 10, మురుగేశ మొదలివీధి,

మదరాసు - 600 079.

Edited and Published by A. N. Raghavachar, No. 10, Murugesa Mudali St., Madras-600 079
Printed by G. Kulasekaram at Giridhar Art Printers, 47, Badrian Street, Madras-600 001.